నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి..
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 18 అక్టోబరు 2024 పేజీలు 8

# ఆదర్శ కావ్యం రామాయణం

## ప్రకాశం భవన్‌లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

## నివాళులర్పించిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ అన్సారియా



3 లో...

# అలసత్వం వీడాలి

## ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

## ఆసుపత్రి నిర్వాహణపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## రిమ్స్‌ను సందర్శించిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధన్యతను ఇస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. గురువారం మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, నగర మేయర్ గంగాడ సుజాత, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీలతో కలసి ఒంగోలు లోని రిమ్స్‌ను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి గదులను, అత్యవసర సేవా విభాగంను, ఫిజియోథెరిపి యూనిట్‌ను, బ్లడ్ కలెక్షన్ యూనిట్‌ను, ఎన్టిఆర్ వైద్య సేవల కౌంటర్‌ను, కాన్పులు, పిల్లల వార్డులను తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్వహణపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి, వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను రోగులను

మిగతా 3లో

# గ్రామ పంచాయతీలు బలోపేతం

## అద్దంకి నియోజకవర్గంలో రూ.20 కోట్ల పనులకు శ్రీకారం

## మోదేపల్లి 'పల్లె పండుగ'లో మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయితీల బలోపేతమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని మోదేపల్లిలో పల్లె పండుగ గ్రామ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించదలసిన సిమెంట్ రహదారులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే అద్దంకి నియోజకవర్గానికి రూ.20 కోట్లు కేటాయించి అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్లు పునరుద్ధరణ, భూహక్కు చట్టం రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. గ్రామ

మిగతా 3లో



8 లో...

## పాలనలో జవాబుదారీతనం

### నియోజకవర్గంలో ఏలూరి విస్తృత పర్యటన

# నేడు ఒంగోలుకు ఎంపి మాగుంట రాక



ఒంగోలు, మేజర్ న్యూస్: నేడు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 11 గంటలకు మంగళగిరి టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగు పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యుల సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు ఒంగోలు రామ్‌నగర్ రెండో లైన్‌లోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 6 గంటలకు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. 7 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 19 ఉదయం 8 గంటలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. 11 గంటలకు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.



5 లో...

## గ్రామ పంచాయతీల అభివృద్ధే ఎన్టీయే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

www.kimshospitals.com
KIMS | INSTITUTE OF VASCULAR SCIENCES
మీరు ఈ సమస్యలతో బాధపడుతున్నారా?





13 సంవత్సరాల అపారా అనుభవము కలిగిన బృందం
డా. నరేంద్రనాద్ మేడా వారి వైద్య బృందం నుండి



డా॥ బి. విశాల్
MBBS, DNB, M.Ch, (Vascular Surgery. MMC, Chennai)
Consultant Vascular & Endovascular Surgeon

తేది : 20-10-2024 ఆదివారం
కిమ్స్ హాస్పిటల్స్ నార్త్ బైపాస్ రోడ్, ఒంగోలు
ఉ॥ 10గం॥ నుండి సా॥ 4గం॥. వరకు అందుబాటులో ఉంటారు
వివరములకు 08592 667788, 70958 78686

## పండుగ వాతావరణంలో కలెక్టరేట్ నందు వాల్మీకి జయంతి



బాపట్ల మేజర్ న్యూస్: సంస్కృతంలో 24,000 పద్యాలు రామాయణాన్ని ఆదికావ్యంగా రాసిన వాల్మీకి మహర్షి ఆదికవిగా నిలిచారని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం గురువారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. వాల్మీకి మహర్షి చిత్రపటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి గ్లోరియా ఉన్నారు.భారత దేశంలోనే సంస్కృతంలో పద్యాలు రాసిన తొలి కవిగా వాల్మీకి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. రామాయణంతో దేశానికి గొప్ప కావ్యాన్ని రచించిన ఆ ఘనత మహా ఋషి వాల్మీకికే దక్కుతుందన్నారు. వేటగాడైన వాల్మీకి మహా ఋషిగా మారిన తదుపరి భక్తీభావంలో మునిగి పోయారని ఆయన వివరించారు. బీసీ సంక్షేమ శాఖ అధికారిని శివలీల, సిపిఓ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పల్లెలలో అభివృద్ధి పండగలు మొదలు

### - ఎంపీడీవో నాగలక్ష్మి



నిజాంపట్నం, మేజర్ న్యూస్: రానున్న ఐదు సంవత్సరాలు పండుగలు పండుగలేనని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని కూచినపూడి, గరువుపాలెం పంచాయితీలో పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులు కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు పథకాలు సద్వినియోగపర్చుకోవాల న్నారు. ఈ సందర్భంగా సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి యమ్.రవిశంకర్, పంచాయితీ సర్పంచ్ లు, టిడిపి నాయకులు కొలసాని రాము, యం పీ టి సి లు, కార్యదర్శులు, స్రవంతి, జక్రయ, ఎలారయ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ వ్యాపార వర్తకులతో సమావేశం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము నందు కూరగాయల మార్కెట్ హోల్ సేల్ వ్యాపారస్తులతో మునిసిపల్ కమీషనర్ జి. రఘు నాథ రెడ్డి సమావేశం నిర్వహించారు. వారి సమ స్యలను వ్యాపారస్తులు కమీషనర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరి శీలించి పరిష్కరిస్తామని అన్నారు.ఈ సమావేశము నందు రెవిన్యూ ఆఫీసర్ షేక్.జబ్బార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం: జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్న్యూస్: వాల్మీకి మహర్షి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు జీవితంలో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అయన చిత్ర పటానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యాన్ని సంకలనం చేసిన మహనీయులు వాల్మీకి మహర్షి ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే రామాయణ మధుర కావ్యాన్ని యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా సమాజానికి అందించారన్నారు. మొదటి సారిగా సంస్కృతంలో శ్లోకాలను రచించినందున వాల్మీకి మహర్షికి ఆది కవిగా, రామాయణానికి ఆది కావ్యంగా పేరు వచ్చిందన్నారు. రామా యణ మహాగ్రంథం ద్వారా మానవ కుటుంబ సంబంధాలను సమాజానికి తెలియజేశారని పేర్కొన్నారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన వాల్మీకి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని, రామాయణం స్ఫూర్తితో కుటుంబ, మానవతా విలువలను పెంపొందించుకొని ధర్మబద్ధంగా జీవించాలని సూచిం చారు. ఏ.ఓ శ్రీనివాసరావు, ఎస్.బి సీఐ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాసరెడ్డి, ఇతర పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రూ 34 లక్షలతో మున్నంగి వారి పాలెంలో సీసీ రోడ్డు



చుండూరు(భట్టిప్రోలు) మేజర్న్యూస్: వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఒక్క సీసీ రోడ్డు కూడా నిర్మించకపోగా,కనీసం రోడ్ల మరమ్మత్తుల నిర్వహణకు నోచుకోలేదని జనసేన పార్టీ బాపట్ల జిల్లా నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. గురువారం చుండూరు మండలం మున్నంగివారి పాలెం గ్రామపంచాయతీ లో రూ 34 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీనివాసరావు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తక్కువ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా వేల కిలోమీటర్ల సిసి రోడ్ల నిర్మాణాలు జరగటం బహుశా దేశం లో ఒక్క ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి మాత్రమే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.గత నెలలో జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఒకేరోజు 13326 గ్రామపంచాయతీల లో నిర్వహించి గిన్నిస్ రికార్డు సాధించటం జరిగిందన్నారు. జనసేన పార్టీ బలపరిచి,గెలిచిన పంచాయితీకి రూ 34 లక్షల గ్రాంట్ ఇచ్చిన డిప్యూటీ సీఎం గారికి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు కు శ్రీనివాసరావు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో వంతెన మరియు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఇక్కుర్తి శ్రీనివాసరావు తెలిపారు.శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీరామమూర్తి,టిడిపి నాయకులు కుర్రి వెంక టరెడ్డి,మండల అధికారులు,పం చాయతీ రాజ్ ఏఈ,ఇంజనీ రింగ్ అధికారులు,తెలుగుదేశం, జనసేన పార్టీల నాయ కులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కమిషనర్ విధులు



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పట్టణం పరిధిలో పలు వార్డులలో మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి పర్యటించారు. కూరగాయల మార్కెట్ ని పరిశీలించి అక్కడ వ్యాపారులతో మాట్లాడారు. దుకాణ యజమానులు వారి సమస్యలను కమీషనర్ వారి దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తానని అన్నారు.మార్కెట్ మొత్తం పరిశీలించి ఖాళీగా వున్న దుకాణాలా వివరాలు, రెవిన్యూ ఆఫీసర్ వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 3 వ వార్డు యానాది సంఘం, రాజీవ్ గాంధీ కాలనీ, 7 వ వార్డు వెన్నెలకంటి నగర్, శారదాపురి కాలనీ, 11 వ వార్డు ఇందిరా నగర్ కాలనీల నందు అధిక వర్షాల కారణంగా నిలిచియున్న వర్షపు నీటి తరలింపుని దగ్గరుండి పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా సాధ్యమైనంత త్వరగా నీటిని తరలించాలని సిబ్బందిని ఆదేశించారు.11 వార్డు ఇందిరా నగర్ నందు వీధులను ఆయన పరిశీలించారు పారిశుధ్యం, త్రాగునీరు సరఫరా విష యమై అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి కొన్ని సూచనలు చేసారు.రైల్వే స్టేషన్ ఎదురు చంద్రకళా పార్క్ లో కొన్ని రోజులుగా వాడుకలో లేని సులభ్ కాంప్లెక్స్ ని పరిశీలించి వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసురావాలని ఆదేశి ంచారు. అసిస్టెంట్ ఇంజనీర్ జి. ఉమామహేశ్వరరావు, రెవెన్యూ ఆఫీసర్ షేక్ జబ్బార్, శానిటరి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు రావు, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వకర్మ కౌసల్య యోజన లబ్ధిదారుల సమావేశంలో బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విశ్వకర్మ కౌసల్య యోజన పథకం లబ్ధి దారుల సమావేశం గిద్దలూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న దిగువమెట్ట గ్రామంలో లబ్ధిదారులు గిద్దలూరు పట్టణంలో ప్రారంభమైన ట్రైనింగ్ సెంటర్లో వారంపాటు శిక్షణ తీసుకుని వారి కుల వృత్తిలో నైపుణ్యం తీసుకొని ప్రభుత్వ ఆర్థిక సహకారంతో కుటుంబ ఆర్థిక అభివృద్ధికి వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ, షఫీ, జిల్లా ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి బాదుల్ల, ఓబిసీ మోర్చ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు నరసింహులు, యువ నాయకులు కె.కృష్ణ, అసెంబ్లీ ఎస్సీ మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్, సురేష్ పాల్గొనడం జరిగింది. ట్రైనింగ్ సెంటర్ కొమరొలు రోడ్ పీవిఆర్ కాలేజ్ రమేష్ రెడ్డి 8074956834, బాదుల్లా 9666067493, నరసింహులు 9182312064 సంప్రదించాలన్నారు.

# కేకేఆర్ చారిటబుల్ ఫౌండేషన్ విద్యార్థినికి ఆర్థిక చేయుత



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: ఆపదలో ఉన్న పేదవారిని ఆదుకోవడం కేకేఆర్ చారిటబుల్ ఫౌండేషన్ లక్ష్యంగా విద్యార్థిని కాలేజీ ఫీజు అందించారు ఫౌండేషన్ కార్యదర్శి ఓటి కుండల లక్ష్మణరావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బృందావన కాలనీలో నివాసముంటున్న ఎం. ఏడుకొం డలు రాయల్ మెరైన్ లో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ గత కొద్ది నెలల క్రితం చనిపోవడం జరిగింది. మృతుడి అమ్మాయి మెలిక. మోహన శ్రీ ప్రవల్లిక చేబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్ అండ్ సైన్స్ కళాశాల గుంటూరులో ఫామ్ డి ద్వితీయ సంవత్సరం చదువుతు న్నది. హాస్టల్, బస్సు ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలిసినవారు కేకేఆర్ చారిట్రబుల్ ఫౌండేషన్ మర్రిపూడి వారికి తెలుపగా అధ్యక్షుడు ఓటికుండల విజయ భాస్కర్ రెడ్డి (యు ఎస్ ఏ) కేకేఆర్ చారిట్రబుల్ ఫౌండేషన్ సభ్యుల యొక్క సహకారంతో విద్యార్థిని తల్లి రమణికి 61 వేల రూపాయలు చెక్కును అందజేశారు. కేకేఆర్ చారిట్రబుల్ ఫౌండేషన్ మర్రిపూడి గౌరవ అధ్యక్షులు ఓటికుండల శ్రీనివా సరెడ్డి, కోశాధికారి కుమ్మరి అంజిరెడ్డి సహాయ కార్యదర్శి వేజండ్ల శ్రీనివాసరావు, జోగి సువర్ణ రాజు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి హల్ చల్



చీరాల, మేజర్న్యూస్: పట్టణంలోని విఠల్ నగర్లో ఓ మతి స్థిమితం లేని వ్యక్తి చల్ చేశారు. బట్టలు లేకుండా ఇళ్లపైకి ఎక్కి హడావిడి చేస్తున్న వ్యక్తిని చూసి స్థానికులు ఇళ్లలో దొంగ పడ్డారని భయందోళన చెందారు. ప్రజలు పట్టుకుందామని ప్రయత్నించినప్పటికీ ఇంటి పై కప్పుల నుంచి కిందకి దిగలేదు. అర్థం కానీ భాషలో వ్యక్తి కేకలు వేస్తుండటంతో చివరకు స్థానిక ప్రజలు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అక్కడి చేరుకొని వ్యక్తిని తాళ్లతో కట్టివేసి పోలీసుస్టేషన్ తరలించారు. హిందీ రాష్టాలకు చెందిన వ్యక్తి ఇలా ఇళ్లపైకి ఎక్కి పిచ్చిగా ప్రవర్తించడని పోలీసులు చెబుతున్నారు.

## పల్లె పండుగను ప్రారంభించిన ఎంపీడీవో



కొమరోలు, మేజర్న్యూస్: మండల పరిధిలోని రాజుపాలెం గ్రామపంచాయతీ రౌతు పల్లె గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో మస్తాన్ వలి గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పల్లెల్లోని అవసరమైన లింకు రోడ్లను సిసి రోడ్లుగా మార్చడమే ధ్యేయంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అందులో భాగంగానే రాజుపాలెం గ్రామపంచాయతీలో రౌతు పల్లి గ్రామంలో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిం దని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీరాజ్ ఏఇ వీరయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, ఏపీవో మహాలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు గోడి ఓబుల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుమలరెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా చక్రపాణి ప్రసాద్ బాధ్యతలు



తర్లుపాడు, మేజర్న్యూస్: మండల నూతన ఎంపీడీవోగా ఎం.కే.చక్రపాణి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈఓఆర్డి టి.సుకుమార్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది స్వాగతిస్తూ ఆయనను శాలువా వేసి బోకేలతో ఘనంగా సన్మానించారు. ఈయన గతంలో బాపట్ల జిల్లా నగరంలో విధులు నిర్వహించారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన ఎమ్. నరసిం హులు పదవి విరమణ చేయడంతో ఎంపీడీవో స్థానం ఖాళీ అయింది. ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు గురు వారం పదవి బాధ్యతలు చేపట్టారు.

# ఆదర్శ కావ్యం రామాయణం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారతదేశంలో పుట్టిన మహనీయుల్లో వాల్మీకి మహర్షి ఒకరని, ప్రతిఒక్కరూ అనుసరించవలసిన ఆదర్శ కావ్యం రామాయణమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. గురువారం ఒంగోలు కలెక్టరేట్లో వాల్మీకి జయంతిలో ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి పూలమాళలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణంలో కుటుంబ బాంధ వ్యాలు, పరిపాలన అంశాలు సమాజానికి తెలి పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నాం.

## ప్రకాశం భవన్‌లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

## నివాళులర్పించిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ అన్సారియా

బీసీల్లోని అన్ని కులాలను అభివృద్ధి చేస్తాం, జగన్ 57 బీసీ కార్పోరేషన్లు పెట్టారే తప్ప కనీసం ఛైర్మన్లు కూర్చోవడానికి కుర్చీలు కూడా ఇవ్వ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను పారిశ్రామి కవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే చంద్రబాబు లక్ష్యం అని, అందుకు నూతన పారిశ్రామిక విధానం తీసుకొచ్చామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టానికి శ్రీకారం చుట్టామని, బీసీలకు ఎన్డీయే ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని వెల్లడించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో విద్యా ర్థులకు సౌకర్యాలు కల్పించేందుకు, భవనాలకు మరమ్మతులు చేయించేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సేవాకార్యక్రమాలు చేసే వారి కోసం స్వీకార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తానని మంత్రి స్వామి తెలియజేశారు.

# అలసత్వం వీడాలి

**మొదటి పేజీ తరువాయి**

అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్, ఎమ్మెల్యే దామచర్లతో కలసి రిమ్స్‌ను విజిట్ చేయడం జరిగిందని, సిబ్బందిలో కొంత అలసత్వం, పారిశుద్ధ్యంలో కొంతమేర లోపాలతో పాటు విధుల నిర్వహణలో సిబ్బంది మధ్య సమన్వయ లోపం కూడా గుర్తించడం జరిగిందన్నారు. ఈ లోపాలను సరిదిద్దుకొనుటకు కొన్ని సూచనలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రధానమైన ఈ ఆసుపత్రికి దూర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు వచ్చి వైద్యసేవలు పొందుతున్నారన్నారు. వైద్యసేవలు కొంతమేర సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. వార్డుల్లో ఉన్న లోపాలను పైస్థాయి అధికారులకు తెలియచేయడంలో సమన్వయ లోపం వుందన్నారు. రిమ్స్‌లో రోగులకు అవసరమైన రేర్ గ్రూపులకు ప్రైవేట్





బ్లడ్ బ్యాంక్‌ల నుంచి సేకరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందేలా అన్ని చర్యలు తీసుకునేలా ఆసుపత్రి సూపరింటెం డెంట్‌కు, వైద్యులకు అవసరమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. లోపాలను సరిదిద్దు కుంటూ మెరుగైన వైద్య సేవలు అందించేలా అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రిమ్స్‌లో ఓపి పెరిగేలా, మెరుగైన వైద్య సేవలు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుతుంద న్నారు.

ఈ రోజు గైనిక్ వార్డులను, కొన్ని విభాగాలను పరిశీలించడం జరిగింది. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్స్, వైద్యులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలు బలోపేతం

**మొదటి పేజీ తరువాయి** పంచాయతీలను బలోపేతం చేసేందుకు గాను 15వ ఆర్థికసంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు కేటాయించడం జరిగిందన్నారు. బాపట్ల జిల్లాలో రూ.150 కోట్ల అంచనాతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు చెప్పారు. గత వైపాకా ప్రభుత్వంలో గ్రామపంచాతీలను నిర్వీర్యం చేయడమే కాకుండా గ్రామ పంచాయతీ నిధులతో పాటు కేంద్రం అందించిన నిధుల్ని కూడా దారి మళ్లించారన్నారు. వారి చర్యల కారణంగా ఎందుకు గెలిచామా అని నిరాశలో సర్పంచులు ఉండిపోయారన్నారు. పొలాల సరిహద్దు రాళ్లపై కూడా తన బొమ్మను ముద్రించి రూ.700 కోట్ల ప్రజాధనం వృథా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సొమ్మును సరిగ్గా వినియోగించుకుని ఉంటే రాష్ట్రంలోని ఏదో ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేదని తెలిపారు.

**దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు**

దీపావళి నుంచి పేద మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించనున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు. తిమ్మాయపాలెం నుంచి ఇలపావులూరు రహదారిలో ఏర్పడిన గోతులకు తక్షణం రూ.70లక్షలు మంజూరు చేస్తున్నట్లు వివరించారు.



నెలరోజుల్లో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల భవనాలను పూర్తి చేస్తామన్నారు. గత తెదేపా ప్రభుత్వంలో ఒక్క రూపాయితో నిలిచిన గృహ నిర్మాణ బిల్లులు వెంటనే ఇప్పించాలని సంబందిత శాఖ సిబ్బందికి సూచిం చారు. మోదేపల్లి ఎస్సీ కాలనీవాసులకు సామాజిక భవనం కేటాయిస్తున్నట్లు చెప్పారు. గ్రామాలలో పారిశుద్ధ్యంపై శ్రద్ధ చూపాలని, ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికా రులను ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయ కుండా రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీ డీవో సింగయ్య, తహసిల్దార్ శ్రీ చరణ్, విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, డ్వామా పిడి ఏ.వి.విజయలక్ష్మి, ఆర్అండ్‌బి డిఈ నర సింహారావు, పంచా యతీరాజ్ డీఈ విఠల్ రాథోడ్, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వరరావు, ఏపీవో గాయత్రి లక్ష్మి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోహన్‌రావుకి ఘన సన్మానం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల మేజర్ పంచాయతీ గ్రామ కార్యదర్శిగా పనిచేసిన మోహన్‌రావుకు ఇటీవల బదిలీపై వెళుతున్న సందర్భంగా గ్రామ పంచాయితీ వద్ద సర్పంచ్, గ్రామ సచివాలయ సెక్రెటరీ, సిబ్బంది అన్ని రాజకీయ పార్టీ నాయకులు, గ్రామస్థులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఇక్కడ విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న మోహన్ రావుకు నూతన వస్త్రాలు బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించే కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మ పద్మజ భర్త గుమ్మ యల్లేసు, వైయస్సార్ మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి, టిడిపి నాయకులు రామ్ శెట్టి కృష్ణ, బోల్ల సుబ్బారెడ్డి, జనసేన నాయకులు గుర్రాల ప్రసాదు,



పంచాయతీ సెక్రెటరీ కృపాచారి, బ్రహ్మాచారి, రంగయ్య, సునీత, రమణా రెడ్డి, రాజేష్ కుమార్, కొర్ర లక్ష్మి నాయక్, బండారు సుబ్బనారాయణ, ఉపాధ్యాయులు కిషోర్ కుమార్, మందగిరి వర్ధన్, ఏ.ఎన్.ఎం.నాగలక్ష్మి, మాజీ సర్పంచ్ యక్కండి లింగారెడ్డి, పంచాయితీ సిబ్బంది, గ్రామ పంచాయతీ వర్కర్స్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విఠలాపురంలో పల్లె పండగ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్దేశించిన 'పల్లె పండుగ' కార్యక్రమం విజయవంతంగా సాగుతుండటం మంచి శుభ పరిమాణమని మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి అన్నారు. మండలంలోని విఠలాపురం గ్రామంలో సిమెంట్ రోడ్లు సైడ్ కాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 13,326 గ్రామాలలో మొత్తం 30 వేల పనులు చేపట్టాలనే బృహత్ సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చిన ఉప ముఖ్యమంత్రి కే.పవన్ కల్యాణ్‌కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు మనం రమేష్, శాగం కొండారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇలాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పల్లెల్లో సంతోషాలు నింపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు. పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వర రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ రాచకొండ వెంకట్రావు, పిన్నికి రమేష్ బాబు, ఎంపీడీవోకే సుందర రామయ్య,ఏపీఓ జి.మురళి, ఈసీ ఎం.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వాగులో పడి యువకుడు గల్లంతు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాచవారిపాలెం గ్రామంలోని గుండ్లకమ్మ వాగులో పడి యువకుడు గల్లంతైన సంఘటన చోటు చేసుకుంది. గంగిశెట్టి బ్రహ్మానాయుడు సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు సరదాగా చేపలు పట్టాలని పడవలో గుండ్లకమ్మ వాగులోకి దిగాడు. కొంత దూరం పోయాక పడవ బోల్తా పడి యువకుడు గల్లంతయ్యాడు. యువకుని ఆచూకీ తెలియకపోవడంతో తల్లిదండ్రులు, భార్య ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భార్య మౌనిక, కుమారుడు సిద్ధార్థ వర్మ ఉన్నారు.

# అక్రమ 222 మద్యం బాటిళ్లును డెస్ట్రాయ్ చేసిన ఛందోలు పోలీసులు



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: ఛందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో పట్టుబడిన అక్రమ మద్యం కేసులలో మొత్తం 27కేసులలో స్వాదీనం చేసు కోబడిన 222 మద్యం బాటిళ్లు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బాపట్ల డీఎస్పీ గోగినేని.రామాంజనేయులు, బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో ఛందోలు ఎస్ఐ స్వామి శ్రీనివాస్ సదరు మద్యం బాటిళ్లు డెస్ట్రాయ్ చేశారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న, నిల్వ చేసిన, అమ్మకాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకు ంటామని హెచ్చరించారు.మద్యం బాటిళ్లు డెస్ట్రాయ్‌లో సిబ్బంది ఉన్నారు.

# అక్రమ మద్యం సీసాలు ధ్వంసం చేసిన పోలీసులు



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో పట్టు బడిన అక్రమ మద్యం మొత్తం 49 కేసులలో స్వాదీనం చేసుకోబడిన 1000 మద్యం బాటిళ్లు బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బుధ వారం బాపట్ల డంపింగ్‌యార్డ్ దగ్గర బాపట్ల డీఎస్పీ రామాంజనే యులు, పట్టణ సీఐ అహ్మద్ జానీ, ఎస్సై విజయ్ రెవెన్యూ సిబ్బంది సమక్షంలో మ ద్యం బాటిళ్లు డెస్ట్రాయ్ చేసారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ అహ్మద్ జానీ మాట్లాడుతూ అక్రమంగా మద్యం తరలిస్తున్న, నిల్వ చేసిన, అమ్మకాలు నిర్వహించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్

### - చోరీ సొత్తు స్వాధీనం

పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: గత సంవత్సరం నవంబర్ నెలలో పిట్టలవాని పాలెం గ్రామంలో కళ్ళేపల్లి శ్రీనివాసరాజు వారి బందువుల ఇంటిలో జరిగిన చోరి నేరాని కి గాను అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన ఛందోలు పోలీస్ లు పొన్నూరు పట్టణా నికి చెందిన షేక్ కరిముల్లా తుకడా అనే వ్యక్తిని అదుపు లోకి తీసుకొని చోరీ కి గురి కాబడిన సోనీ కలర్ టీవీ మరియు రెండు సవర్ల బంగారు గొలుసును స్వాధీనం చేసుకొని ము ద్దాయిని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపడం జరిగిందని ఛందోలు ఎస్ఐ స్వామి శ్రీనివాస్ తెలిపారు.

# గ్రామాల ప్రగతికి ప్రభుత్వం కృషి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేసి,గ్రామాల ప్రగతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు తెలియజేశారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని జంపని, వేమూరు గ్రామాల్లో సిసి రోడ్లకు ఆనందబాబు శంకుస్థాపన చేశారు.జంపని గ్రామంలో రూ 30 లక్షలతో నిర్మితమవుతున్న సిసి రోడ్డుకు,వేమూరు గ్రామం లో రూ 30 లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో గ్రామపంచాయతీలను పూర్తిగా నిర్వీ ర్యం చేసి అభివృద్ధికి దూరంగా పెట్టిందన్నారు. ముఖ్య మంత్రి నేతృత్వంలో ని కూటమి ప్రభుత్వం గ్రామాల పునర్ నిర్మణానికి చర్యలు తీసుకుంటున్నట్టు గుర్తు చేశారు.

**సజ్జలకు నోటీసులు ఇవ్వటం కాదు ఈడ్చుకెళ్ళాలి**

గత ప్రభుత్వంలో జరిగినటువంటి అన్యాయాలు అకృత్యాలకు ప్రధాన కారకుడైన సజ్జల రామకృష్ణారెడ్డికి నోటీసులు ఇవ్వటం కాదు పోలీసులు అతనిని ఈడ్చుకెళ్లాలని వేమూరు శాసనసభ్యులు ఆనంద్ బాబు పేర్కొన్నారు.వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు వేమూరు వచ్చిన ఆయన సజ్జల రామకృష్ణారెడ్డి పోలీసు విచారణకు హాజరవుతారా అనే ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై జరిగిన దాడికి, చంద్రబాబు నాయుడు ఇంటిపై జరిగిన దాడికి ప్రధాన నిందితుడు అయినటువంటి సజ్జలను నోటీసులు ఇచ్చి విచారణకు హాజరు కామనడం ఈ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజాస్వామ్య విధానాలకు నిదర్శనమన్నారు.కార్యక్రమాల్లో పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,షేక్ హనీఫ్, వేల్పుల రవి ప్రసాద్,వట్టిప్రోలు యోబు, వేల్పుల జయప్రకాష్,గ్రామ సర్పంచ్ చుండూరు పెద్ద మరియమ్మ,గవిని లక్ష్మి దుర్గ,ఎంపీడీవో శివన్నారాయణ, తహసిల్దారు ప్రమీల,పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజలకు సేవ చేస్తూనే ఉంటా: ఎమ్మెల్యే



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం ప్రజలకు నిరంతరం సేవా చేస్తూనే ఉంటానని ఎమ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో గురువారం మెగా ఉచిత మోకాళ్ళ కీళ్ళ వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారికీ ఉచితంగా ఈసిజి, ఎఖో, రక్త పరీక్షలు, ఎక్స్ రే పరీక్షలు నిర్వహించి ఆపరేషన్‌కు అవసరమైన వారిని ఎంపిక చేశారు. వైద్య శిబిరంలో 224 మందికి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సకు 60 మందిని ఎంపిక చేశారు. వారిని విడతల వారీగా ఆపరేషన్లకు తరలిస్తామన్నారు. వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సందర్శించి పేషెంట్స్‌తో మాట్లాడి అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకున్నారు .వైద్య పరీక్షలకు హాజరైన వారికీ ఉచితంగా భోజన వసతి కల్పి ంచారు. వైద్య శిబిరంలో డాక్టర్ ఇంద్ర ప్రసాద్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, వాలంటీర్లుగా షేక్ జంషీర్ అహ్మద్, తులసి ,రెహ్మాన్, బాబు, వాజీదా బేగం, ఖాజా, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ వారోత్సవాల్లో ఎమ్మెల్యే నారాయణరెడ్డి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కలుజువ్వలపాడు పంచాయతీలోని మేకలవారిపల్లి గ్రామంలో 40 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్లు డ్రైన్ల నిర్మాణమునకు శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో పల్లె పండుగ కార్యక్రమం ఎంత ఘనంగా జరుగుతుందని, కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 15వ ఆర్థిక సంఘం నుంచి పంచాయతీలకు నిధులు విడుదల చేయడం జరిగిందని, గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ లో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని పంచాయతీ వ్యవస్థను నిర్లక్ష్యం చేశారని, మార్కాపురం నియోజకవర్గం లోని తర్లుపాడు మండలానికి పల్లె పండుగ కార్యక్రమంలో నూతన సిసి రోడ్డు డ్రైన్ల నిర్మాణం కోసం మూడు కోట్ల 27 లక్షల రూపాయల్లో నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఏడుపదుల వయసులో కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడుతున్నారని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయగల విజనరీ లీడర్ నారా చంద్రబాబు అని తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ నాయకులు, మండల స్థా యి అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, సచివాల య సిబ్బంది, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో జడ్పీచైర్‌పర్సన్ వెంకాయమ్మ,ఎమ్మెల్యే బూచేపల్లి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం రాత్రి స్థానిక ఆర్‌యంయస్ కళ్యాణ మండపంలో జరిగిన మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులు కత్తులపల్లె నవీన్ రెడ్డి, హరితల వివాహ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దరిశీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం కేసులో ఆచూకీ లభ్యం

**- తిరిగి తల్లిదండ్రులకు అప్పగింత**

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాలిక అదృశ్యం కేసు లో ఆచూకీ లభ్యం తిరిగి తల్లిదండ్రులకు అప్పగింత ది.15.10.2024 తేదీ భవనం వారి పాలెం గ్రామానికి చెందిన అంత్యాల మరియమ్మ తన కుమార్తె కనిపించడం లేదన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఛందోలు పోలీస్ లు బాలిక ఆచూకీ కోసం వివరాలను సేకరించగా చీరాలలో ఉన్నట్టు సమాచారం రావడంతో పిలిపించి బాలికను వారి తల్లి తండ్రులకు అప్పగించినట్లు ఎస్ఐ. స్వామి శ్రీనివాస్ తెలిపారు.

# పల్లె పండుగతో పంచాయతీలకు మహర్దశ



చీరాల, మేజర్‌న్యూస్: పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టింది. ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తర్వాత, మళ్ళీ మన గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయి. గ్రామ సభల్లో ఆమోదించిన 30 వేల పనులకు సంబంధించిన పనులు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. పల్లె పండుగ - ప్రగతికి అండగా వారోత్సవాలలో భాగంగా చీరాల మండలం, ఈపురుపాలెం గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు నియోజకవర్గ శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య శంఖుస్థాపన చేశారు. గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఏం చంద్రబాబు నాయుడు డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ సర్కార్‌తోనే సాధ్యమవుతుంది. ఒకే రోజు 13,326 పంచాయతీ గ్రామసభలు, అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయడం చరిత్రాత్మకం అన్నారు. పల్లె పండుగలో రూ.4,500 కోట్లతో 30 వేల పనులు చేపడుతున్నాం అన్నారు. సంక్రాంతి లోపు గ్రామాల్లో 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులు భిక్షాటన చేసేలా చేసిందన్నారు. జగన్ పాలనలో తట్ట మట్టి వేయకుండా, పంచాయతీ నిధులను కూడా దారి మళ్లించారని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక పార్టీ నేతలు, మండల కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం బాధ్యత ప్రజాప్రతినిధులదే



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలను పరిష్కరించే బాధ్యత ప్రజాప్రతినిధులదేనని శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యారం వనజ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మొదటిసారి సర్వసభ్య సమావేశంకు వచ్చిన శాసనస భ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు కు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ ఏ పార్టీలోనైన ఎవరి సిద్ధాంతాల ప్రకారం వారు ఉన్న ప్రజాప్రతినిధులు అయిన మనం మాత్రం మండల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. మన ఊరికి ఏమి చేద్దాం ,ఊరి సమస్యలు ఏమిటి ,మండలానికి ఏమి చేద్దాం మన గ్రామాల సమస్యలు అధికారుల దృష్టికి ఎలా తీసుకెళ్లాలి అనే విషయాలపై మనందరం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,తహశీల్దార్ సుందరమ్మ ,ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు,ఎంపీటీసీలు,సర్పంచ్ లు ,కార్యదర్శులు ,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే బిఎన్ శంకుస్థాపన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గుమ్మలంపాడులో గురువారం జరిగిన పల్లె పండగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా 20 లక్షల రూపాయలు వ్యయంతో ఏర్పాటు చేసిన సిసి రోడ్లకు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు పూర్తి కానున్నట్లు పేర్కొన్నారు. గ్రామ గ్రామాన పల్లె పండగ వారోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని విజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, పంచాయతీ రాజ్ డిఈఈ కృష్ణ మోహన్, ఎంపీడీవో డి.సురేష్ బాబు, తహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, గుమ్మలంపాడు సర్పంచ్ షేక్ ప్యాచ్చా సాహెబ్, ఎంపీటీసీ ఎల్నా.గేశ్వరరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సంపద కేంద్రాలకు భూమి సేకరణ చెయ్యండి



బాపట్ల, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలలో చెత్త సంపద కేంద్రాలకు అవసరమైన భూమిని అధికారులు సేకరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. చెత్త సంపద కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. చెత్త సంపద కేంద్రాలు ఏర్పాటుతో కాలుష్యాన్ని నియంత్రించ గలమని కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లాలోని నాలుగు పట్టణాలలో 9 ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుం టున్నామన్నారు. బాపట్ల, చీరాల మున్సిపాలిటీలలో ఒక ఒక్కొక్క ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వ భూమి ఉందని చెప్పారు. మిగిలిన ఏడు కేంద్రాలకు 14.82 ఎకరాల భూమి అవసరమన్నారు. బాపట్ల పట్టణంలో రెండు ప్లాంట్లకు 3.50 ఎకరాల భూమిని సేకరించాలన్నారు. చీరాల పట్టణంలో ఒక ప్లాంట్ ఏర్పాటు కొరకు రెండు ఎకరాలు, రేపల్లెలో రెండు ప్లాంట్ల కొరకు 4.89 ఎకరా లు, అద్దంకిలో రెండు ప్లాంట్ల కొరకు 4.50 ఎకరాల భూమి సేకరించాలన్నారు. చెత్త సంపద కేంద్రాల ఏర్పా టుతో పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచవచ్చన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి గ్లోరియా, మున్సిప ల్ కమిషనర్, భూసేకరణ విభాగం పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## సగిలేరును పరిశీలించిన సబ్ కలెక్టర్ త్రివినాగ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ప్రస్తుతం గిద్దలూరులో వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో ఫ్లాష్ ఫ్లాడ్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ సహధిత్ వెంకట త్రివినాగ్ గిద్దలూరులోని సగిలేరు వాగు పరివాహ ప్రాంతాలను పరిశీలించారు. సగిలేరు వాగుకు సంబంధించి పూర్తి వివరాలను గిద్దలూరు ఎమ్మార్వో ఆంజనేయ రెడ్డి సబ్ కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ వైపి రంగయ్య పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధి ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం



పల్లె పండగ వారోత్సవాల్లో

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

సి.ఎస్.పురంలో రూ.3కోట్ల అభివృద్ధి

పనులకు భూమి పూజ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం గ్రామపంచాయతీలో ఉపాధిహామీ పథకం కింద మంజూరైన 3కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సంబంధించి పూజలు చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాసంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని గతప్రభుత్వం రాష్ట్రాన్ని అన్నిరకాల దివాళా తీయించి అవినీతి అక్రమ ధనార్జనకు దోపిడీ చేసి అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో చరిత్రలోనే నిలిచేవిధంగా అఖండ ఘనవిజయం సాధించిన టిడిపి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు అతితక్కువకాలంలోనే అవినీతి రహిత పారదర్శక పాలన అందిస్తూ కేంద్రం నుండి రాష్ట్రానికి అధికంగా నిధులు రాబట్టి గ్రామాల్లో అంతర్గత సిమెంట్ రహదారులు డ్రైనేజి కాలువలు అదేవిధంగా కుంటలు చెరువులు అభివృద్ధి చేస్తున్నట్లు చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలిచేవిధంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు గ్రామసభలు నిర్వహించి ఆమోదించిన పనులకు పల్లెపండగ పంచాయతీల వారోత్సవాలు కార్యక్రమం కింద పనులను ప్రారంభిస్తున్నట్లు గుత్తేదారులు నాణ్యతయుతంగా త్వరితగతిన పనులు పూర్తిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా బస్టాండు ఆధునీకరణ, సులాబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలని పి.ఆర్.డిఇకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి,పి.ఆర్.డిఇ శ్రీధర్‌రెడ్డి, డ్వామా ఎపిడి రాజారావు, తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి,ఎంపిడిఓ ఖాదరబీ, జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటిగోపి,సర్పంచ్ శ్రీరాపద్మావతి, ఉపసర్పంచ్ పి.నరసయ్య, బిజెపి కన్వీనర్ కె.వి.రమణయ్య, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యస్.సి.మాలకొండయ్య, నాయకులు పాలకొల్లు వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్ అబ్దుల్లా, బొబ్బూరి రమేష్, చెరుకుపల్లె వెంకటరెడ్డి, బోయినరాయుడు, బత్తుల వెంకటాద్రి, బండారు వెంకటరామయ్య, పి.రవికుమార్, రాజు, రేనాటి వెంకటేశ్వర్లు, పోకల మాల్యాద్రి, జె.లక్ష్మీదేవి, పి.గురుకృష్ణ, రసూల షాన్, కె.మహబూబ్ బాషా, చావాశేఖర్, పలువురు అధికారులు, టిడిపి, జనసేన, జెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు అండగా సీఎం సహాయ నిధి

అద్దంకి, మేజర్‌న్యూస్: నిరుపేద ప్రజలకు కష్టకాలంలో అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకున్న అద్దంకి నియోజకవర్గానికి చెందిన 8మందికి వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి గొట్టిపాటి రవికుమార్ సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 9,15,344 రూపాయల చెక్కులను మరియు తీవ్రఅనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర చికిత్స అవసరమైన నూజిళ్ళపల్లి గ్రామానికి చెందిన బోడ కొండాకు ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం(%ూజ%)రూ-12 లక్షల చెక్కును లబ్ధిదారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందజేశారు.

**చెక్కులు అందుకున్న వారి వివరాలు..**

అద్దంకి టౌన్ కు చెందిన ఎన్ సురేష్ రూ-6,05,633/-, కె.వి.పాలెం కు చెందిన మక్కెన నికిత రూ-90,000, నాగులపాడుకు చెందిన కరి వెంకటేశ్వర్లుకు రూ-27,493/-, సంతరావూరి రామ సుబ్బారావు రూ-35,166, కోటపాడు కు చెందిన తలకండపాటి అనంతలక్ష్మి రూ-20,800, బొడ్డువానిపాలెం కు చెందిన సిద్దంసెట్టి నాగరాజ కుమారి కి రూ-35,655, కొరిసపాడుకు చెందిన కాటూరి సాయి కి రూ-20,000/-పంగులూరు కు చెందిన పావురాయల శాంతమ్మ పంగులూరు రూ-80,597/-

## ప్రజానీకానికి మార్గ దర్శకులు వాల్మీకి : గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మూల రామాయణ రచయిత, సర్వ ప్రజానీకానికి మార్గదర్శకుడు మహర్షి వాల్మీకి అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని లోకానికి చాటిన ఆ మహా పురుషుని జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆదర్శ జీవితాన్ని గడపడానికి మానవులు ఆచరించాల్సిన ధర్మాలన్నిటిని శ్రీ రామాయణ మహాకావ్యంలో పొందుపరచిన ఆదికవి వాల్మీకి జయంతిని సాంస్కృతిక ఉత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు.

# మంత్రి గొట్టిపాటి రవిని కలసిన బిల్లా చెన్నయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రవిద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను గురువారం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య కలిశారు. సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పలు విషయాలు మాట్లాడారు. రాష్ట్రంలో దళితులకు 200యూనిట్లు ఉన్న ఉచితాన్ని 300 యూనిట్లకు పెంచాలని కోరారు. అలాగే ప్రభుత్వం తీసుకుని వస్తున్నా నూతన అవకాశాలు అందేలా చూడాలన్నారు.

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు పేదలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో అంశాన్ని మంత్రికి వివరించారు. మంత్రి గొట్టిపాటిని కలిసిన వారిలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బత్తుల వెంకటరావు, జిల్లా సెక్రటరీ బడుగు శశికుమార్ పాల్గొన్నారు.

## పల్లెల ప్రగతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పల్లెల ప్రగతికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పేర్కొన్నారు ఎర్రగొండపాలెం మండలంలోని నరస పాలెం, చిన్న బోయలపల్లి గ్రామాలలో వారోత్సవాలు భాగంగా గురువారం సిసి రోడ్లకు ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాలలో డ్రైనేజిలు, రైతుల పొలాల రోడ్లకు ఉపాధి హామీ పథకంలో రోడ్లన్నిటిని పూర్తి చేసి పల్లె ప్రగతికి బాటలు వేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, కుటమి నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన



కర్లపాలెం, మేజర్ న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామం పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని ఉపాధిహామీ పథకం నిధులు 20లక్షలకు శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు శంకుస్థాపన పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి.విజయలక్ష్మి, ఈ.ఓ.పి.ఆర్.డి.ఐనంపూడి శ్రీనివాసరావు,ఎం.పి.డి.ఓ అద్దూరి శ్రీనివాసరావు,పంచాయతీరాజ్ ఏఈ రమేష్,మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, జడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి, వెంకటస్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు దేవరం పాటి రాజ, జోగి రాజేష్ ,తిరపతయ్య (బుల్లియ్య),గేరా ఏసుబాబు, ఆవుల కోనయ్య , జోగి సురేష్, నాయకులు,కార్యకర్తలు,అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పల్లెలలో అభివృద్ధి పండుగలు మొదలు: డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పల్లె పండుగలో భాగంగా స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల ప్రకారం పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు.ఈ కార్యక్రమములో నియోజకవర్గ సమన్వయ కమిటీ మెంబర్ జాలాది లోకారాధ్యుడు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి, గ్రామపార్టీ అధ్యక్షులు కడియాల ప్రసాద్,ఎంపీటీసీ చెన్నుబోయిన గంగయ్య, గ్రామ సర్పంచ్ ఎనికపల్లి శివకుమారి, గ్రామ సెక్రెటరీ సుజాత మరియు సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి మాట్లాడుతూ మన గ్రామానికి ప్రత్యేకించి నిధులు కేటాయించిన స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మకి కృతజ్ఞతలు తెలుపుతూ, కేటాయించిన నిధులను ప్రాధాన్యతను బట్టి కేటాయింపులు చేసిన లోకారాధ్యుడుని అభినందిస్తూ, శంకుస్థాపన పండుకు కార్యక్రమం చేయడమే కాదు ఈ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఒక ఉత్సవం లాగా జరుపుకుందామని,ఈ సందర్భంగా అధికారులను ఫైలులు సకాలంలో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి పనులు పూర్తి చేయుటకు సహకరించాలని కోరారు. ఈ ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేద్దామని తెలియజేశారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వెలిగండ్ల మండల పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఛీరం వెంకటేశ్వర్లు రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు, వాల్మీకి సంఘ నాయకులు మీనిగా కాశయ్య, శ్రీనివాస్ నాయక్, నల్లబోతుల నాగరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సలోమాన్ రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు మోటాటి సుబ్బారెడ్డి, బొప్పారాజు లక్ష్మీనారాయణ, పోకల పుల్లారెడ్డి, ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కొండు శ్రీనివాసులు రెడ్డి, దార్రెడ్డి సుబ్బారెడ్డి, పాప కోటిరెడ్డి, తిరుపతయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపును సందర్శించిన డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ ప్రియంవద



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మన్నేటికోట గ్రామం తుఫాను షెల్టర్‌లో కరేడు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ కె.శ్రీనివాసులు గురువారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కందుకూరు డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ప్రియంవద వైద్య శిబిరాన్ని సందర్శించారు. భారీ వర్షాల నేపథ్యంలో పునరావాస కేంద్రంలో ఉంటున్న ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఎవరికైనా ఏమైనా వ్యాధులు ఉన్నాయా అని అడిగి తెలుసుకు న్నారు. ప్రతి ఒక్కరూ శుద్ధి పరిచిన నీటిని తాగాలని చెప్పారు. మందులు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది షేక్ ఆరీఫ్, లక్ష్మీనారాయణ, అల్తాఫ్, శోభ పాల్గొన్నారు.

## దళితులను మోసం చేస్తున్న పాలకులు




కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్ర పాలకులు దళిత ఓట్లతో గద్దెనెక్కి వారిని విస్మరిస్తున్నారని దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అన్నారు. మండలంలోని పేరంగుడిపల్లి దళిత కాలనీలో గురువారం దళిత హక్కుల పోరాట సమితి జెండాను బికేయంయు నియోజకవర్గ కార్యదర్శి జి.పి.రామారా వుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల స్థితిగతుల్ని మెరుగుపరచవలసిన ప్రభుత్వాలు వారి ఓట్లు ద్వారా గద్దెనెక్కి వారి హక్కులను హరిస్తున్నారని ఇటువంటి చర్యలను దళితులు గ్రహించి ఆ పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇటువంటి చర్యలు గమనించి దళితులు ఐక్యత చాటి ఆ పార్టీలకు బుద్ధి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో నేలటూరి సల్మాన్, నేలపాటి సాల్మన్, నేలపాటి అబ్రహం, నేలటూరి దేవయ్య, నేలటూరి రమేష్, నేలటూరి అల్లూరమ్మ, గూడూరి కరుణమ్మ, మరియ మ్మ, నేలటూరి మరియమ్మ, నేలటూరి వాణి, పాల్గొన్నారు.

## భవననిర్మాణ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంకాలమ్మ గుడి తిప్ప దగ్గర నివాసం ఉంటున్న భవననిర్మాణ కార్మికుడు రంగస్వామి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. రంగస్వామి సెంట్రింగ్ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. రంగస్వామి మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ కంభం మండల భవననిర్మాణ కార్మికసంఘం కమిటీ సభ్యులు, కార్మికులు కలిసి కొంతమేర డబ్బులు పోగుచేసి మృతుడు రంగస్వామి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.22500లు ఆర్థిక సహాయం అందించారు. కంభం మండలంలోని కార్మికులు ఎదుటివారిని సహాయం అందించడంలో ఎప్పుడూ ముందు ఉంటారని మృతుడి కుటుంబ సభ్యులు సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షులు రోశయ్య ప్రధాన కార్యదర్శి ఖాజావలి మాట్లాడుతూ కార్మికులు అందరూ యూనియన్‌లో చేరమని యూనియన్‌లో ప్రతినెలా సభ్యత్వం కట్టుకోవాలని సభ్యత్వం కట్టుకొనే వాళ్ళకి ఏదైనా ప్రమాదం జరిగినా మరణించినా మా శక్తిమేరా అందరం కలిసి ఎంతోకొంత సహాయం అందిస్తామని ఈ సందర్భంగా భవననిర్మాణ కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అక్కాయపాలెం నందు ప్రధానోపాధ్యాయులు భవనం బద్రిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గత సంవత్సరం 10వ తరగతి చదివిన మెరిట్ విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత చేబ్రోలు శేఖర బాబుచే గురువారం నగదు, మెమంటో ప్రధానం చేయడం జరిగింది. చీరాల డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి అబ్బరాజు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని 470 మార్కులతో ప్రథమ స్థానం పొందిన పి.అనూరాధకు రు.8వేలు, 466 మార్క్‌లతో ద్వితీయ స్థానం పొందిన జె.మహేష్‌కు రూ.6వేలు, 462 మార్క్‌లతో తృతీయ స్థానం పొందిన వి.మీనాక్షికి రు.5వేలు అందజేశారు. ఉప విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ దాతల సేవా నిరతిని అభినందించారు. ప్రధానోపాధ్యాయులు బద్రిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే గ్రామాలలో ఉన్న ప్రజలు ఇది మన బడి అనే ఫీలింగ్ ప్రతి ఒక్కరికి కలగాలని అన్నారు. దాత శేఖర్‌బాబు మాట్లాడుతూ 35 ఏళ్ల క్రితం ఈ గ్రామ ప్రాథమిక పాఠశాలలో నేను చదివానని, నాటి పాఠశాల ఈరోజు ఉన్నత పాఠశాల స్థాయికి అప్ గ్రేడ్ అయిందని గత సంవత్సరం డిసెంబర్‌లో పాఠశాలకు వచ్చి పిల్లలను ఎంకరేజ్ చేసి వెళ్ళనని 10 తరగతి మొదటి ప్రయత్నంలో మంచి ఉత్తీర్ణత సాధించారని అందుకు ఉపాధ్యాయ బృందాన్ని వారిని ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమం లో దాత కుటుంబ సభ్యులు సుధీర్, కల్పన, సిబ్బంది శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, అనురాధ, అంజమ్మ, బాలసుబ్రమణ్యం, ఖమరున్నీసా బేగం, శివకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైవెండు అధినేత కుమార్తె పెళ్లి వేడుకలలో ఎమ్మెల్యే



కర్లపాలెం, మేజర్‌న్యూస్. కర్లపాలెం పెద్దింటమ్మ తల్లి కల్యాణ మండపంలో హై వెండు హైస్కూల్ అధినేత,ఆంధ్రజ్యోతి విలేకరి పెదమల్లు ఉదయచంద్రరావు చిన్న కుమార్తె విహహ మహోత్సవంలో శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మరాజు పాల్గొని వధూవరులు చాందిని ఆంజనేయ ప్రసాద్‌లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆశీర్వదించిన వారిలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయన, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గంపుల కన్నయ్య, మెండు మహేంద్ర భాస్కర్ ,డాక్టర్ అవంతి ,బీజేపీ జిల్లా నాయకులు నరసింహ మూర్తిరాజు ,చింతకాయల పార్థసారథి,వై భూపతిరావు, నక్కల వెంకటస్వామి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఈఓ విజ యశ్రీ ,ఉగ్గిరాల సీతారామయ్య, మాడా శ్రీనివాసరావు, పిట్ల వసంతరెడ్డి, షేక్ బాష ,తాతా లీలావరప్రసాద్, కట్టా సుజాత ,పెబ్బిశెట్టి వెంకట రంగారావు, పెనుమెత్స బాపిరాజు, తునుగుంట్ల సుబ్బారావు, శ్రీరామ్ కుమార్ ,తునుగుంట్ల జగన్ ,నరాలశెట్టి ప్రకాష్ ,శ్రీనివాసులురెడ్డి, అట్ల హరిబా బురెడ్డి తదితరులు ఉన్నారు.

# పేదలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ



మార్కాపురం, మేజర్‌న్యూస్: తన తండ్రి వర్ధంతిని పురస్కరించుకొని మార్కాపురం పట్టణంలోని పేదలకు ఆహార ప్యాకేట్లను మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పట్ల ఉదారతతో, వారికి అపన్న హస్తం అందించే విషయంలో తమకు తమ తండ్రియే స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఆయన నింపిన ఈ స్ఫూర్తితోనే తాను పలు సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కారణమన్నారు. నేటికీ తన తండ్రి లేరన్న లోటు కనిపిస్తోందని, సేవా చేయడం ద్వారా ఆయన లేని లోటును తీర్చుకొనే ప్రయత్నం తాను చేస్తున్నానని సయ్యద్ గౌస్ మోహియిద్దీన్ వెల్లడించారు. తన తండ్రి ప్రధానోపాధ్యాయులుగా పనిచేశారని, తమతోపాటు తనవద్ద చదివే విద్యార్థులకు ఆయన సేవాతత్వం, ప్రేమ, ఉదారణత గుణంను నేర్పించారని పేర్కొన్నారు. అందుకే తన తండ్రి స్మరణలో భాగంగా మాస్టర్ సోషల్ సర్వీస్ పేరుతో సంస్థను ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు తాను చేపడుతున్నానని ఆయన వెల్లడించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం కృషి చేయాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రానున్న కృష్ణ-గుం టూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచే యాలని వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు విజ్ఞప్తి చేశారు. గురు వారం స్థానిక లక్ష్మీ గణపతి కళ్యాణ మండపంలో పట్టభద్రు ల ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్ రెడ్డి పరిచయ కార్యక్రమం జరి గింది. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ కార్మికుల పక్షాన పోరాటం చేసేటువంటి యోధుడు గౌతమ్ రెడ్డి అని ఆయనను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంద న్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ సానుభూతి పారులైన పట్టభద్రులను ఓటరుగా చేర్చాల్సిన అవసరం ఉందన్నారు, ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణ-గుంటూరు జిల్లా లలో గత ఎన్నికల్లో ఓటమి చెందామని అయినప్పటికీ ఎమ్మెల్సీ గెలవ డం ద్వారా కృష్ణా-గుంటూరు జిల్లాల్లో వైసిపి బలాన్ని నిరూపించిన వారమ వుతామన్నారు.ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో చుండూ రు ఎంపీపీ జాలాది రూబెన్,మాజీ ఎంపీపీలు పెరికల పద్మారావు,, ఉయ్యూరు అప్పిరెడ్డి,విష్ణు మొలకల వెంకటరెడ్డియ్య,కోగంటి లవ కుమార్,కొండా శివప్రసాదరెడ్డి బొల్లిముంత ఏడుకొండలు, భట్టిప్రోలు ఎంపీపీ దాఊరి వెంకటలలిత కుమారి,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొలలపూడిలో సీసీ రోడ్లుకు శంకుస్థాపన



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే కొలలపూడి గ్రామంలో యన్.ఆర్.జి.ఎస్ ద్వారా మంజూరైన రోడ్లకు గురువారం సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ శంకుస్థాపన చేశారు. పశువుల హాస్పిటల్ నుండి నేరేడు కాలువ బిడ్జ్ వరకు, నిమ్మల బావి వద్ద ఏర్పాట్లు చేయనున్న సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. నిధుల మంజూరు చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి రామాంజనేయులు, ఉపాధి ఈ.సిరవి,ఇంచార్జ్ సెక్రెటరీ సుధాకర్, మండల టి.డి.పి అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, చెరుకూరి అంజిబాబు, కందిమళ్ల కొండలరావు, వెంకటనారా యణ, వార్డు సభ్యులు గాలం అనిత, బొడ్డు మోహనరావు, యల్లమంద, గోరంట్ల లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ గాలి నాగేశ్వరరావు, ఇంజనీర్ అసిస్టెంట్ తేజ, వెటర్నరీ అసిస్టెంట్ అశ్వనీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా శ్రీనివాసులు బాధ్యతలు



మార్కాపురం, మేజర్ న్యూస్: మండల నూతన ఎంపీడీవోగా బి.శ్రీనివాసులు గురు వారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండ లాన్ని అభివృద్ధి పదంలో నడిపిం చేందు కు తన వంతు కృషి చేస్తానని ప్రజా ప్రతినిధులు, మండల కార్యాలయం పనిచేసే సిబ్బంది అభివృద్ధి పథంలో నడిపించేందుకు, అందరం కలిసికట్టుగా కృషితో పని చేద్దామని సూచించారు.

## ఎమ్మెల్యే ఏలూరిని కలిసిన రోటరీ క్లబ్ సభ్యులు



మార్టూరు, మేజర్‌న్యూస్: ఇసుక దర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివ రావుని మార్టూరు రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, ఎఫర్ట్ డైరెక్టర్ జాష్టి వెంకట మోహనరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో రోటరీ అధ్యక్షులు మద్దు మాల కోటేశ్వరరావు, కార్యదర్శి మాదాల సాంబ శివరావు, కొర్రపాటి ఖాజారావు, చెరు కూరి నాగేశ్వరావు, షేక్ ఖాజా హుస్సేన్, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## తండ్రి, కుమార్తె ఆచూకీ తెలియక పోవడంతో కేసు నమోదు




ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రామాయపట్నం గ్రామానికి చెందిన బిల్లా కిషన్(35) అతని కుమార్తె ఆనం ది జాస్మిన్(6), తండ్రి కుమార్తె ఇరువురు 11వ తేదీ సాయంత్రం 5 గంటల సమ యంలో బజారుకు వెళ్తానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అప్పటి నుండి బిల్లా కిషన్ భార్య మౌనిక చుట్టుపక్కల గ్రామాల్లో వారి గురించి వెతికి వారి ఆచూకీ తెలియక పోవడంతో ఆమె గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపిక

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట హైస్కూల్ ప్రాంగణంలో ఈనెల 18వ తేది శుక్రవారం సాయంత్రం మూడు గంటలకు జిల్లా స్థాయి స్త్రీ, పురుషుల షూటింగ్ బాల్ సెలక్షన్స్ జరగనున్నట్టు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొల్లా నారాయణరావు తెలిపారు. ఎంపికైన జట్టు ఈనెల 20, 21వ తేదీల్లో అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టు తరుపున పాల్గొనను న్నట్టు జిల్లా అధ్యక్షులు నారాయణ రావు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు వారి ఆధార్ కార్డు, టెన్త్ క్లాస్ సర్టిఫికెట్స్ కాపీలతో హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

# పాలనలో జవాబుదారీతనం

శరవేగంగా రోడ్ల మరమ్మత్తులు నిర్మాణం - అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు - నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి విస్తృత పర్యటన





మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పమని,అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తామని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి విస్తృతంగా పర్యటించారు. ఉదయం క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మమే కమయ్యారు. వారి సమస్యలు వింటూ పరిష్కా రానికి అధికారులు ఆదేశిం చారు. అనంతరం వలపర్ల రాంకూరు వింజనం పాడు పమిడిపాడు జొన్నతాళి గ్రామాలలో పర్యటించారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన పలువురు అధికారులు ఎమ్మెల్యే ఏలూరిని మర్యాద పూర్వకంగా కలిశారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. అధికారులు ప్రజలు మెచ్చేల పాలన సాగించాలని సూచించారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలన్నారు అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పునరంకితం కావాలన్నారు. ప్రజలకు జవాబు దారీ పాలన అందించేందుకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రోడ్ల నిర్మాణం మరమ్మత్తులను ప్రభుత్వం శరవేగంగా చేపడుతుందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమ న్నారు. అర్హులందరికీ పెన్షన్లు అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగ కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. గ్రామాలలో అన్ని సమస్యలను పరిష్కరించే బాధ్యత తీసుకుంటా మన్నారు. దశలవారీగా, ప్రణాళిక అబద్ధంగా, ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో పనిచేస్తామ న్నారు. ఎన్నికల సమ యంలో హామీ మేరకు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామా లను పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తానన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు, ఎరువులు అందించేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి పలు శుభకార్యాలకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ సమస్య వచ్చిన నేనున్నానంటూ భరోసా కల్పించి, ధైర్యం చెప్పారు.




# విధుల్లో అలసత్వం వీడండి

ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించాలి

ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి

మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విధుల్లో అలసత్వం వీడి, ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. ఒంగోలు ఎంపిడివో కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల అధికారులు, ఎంపిపిలు, సర్పంచ్‌లు హాజరై య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు మండలంలో ప్రతీ గ్రామం అభివృద్ధిలో ముందుండాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. ప్రజల నుండి వ్యక్తమౌతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి. అదే విధంగా అభివృద్ధి పనులు కూడా వేగవంతంగా చేపట్టాలన్నారు. అలా కాకుండా ఉద్యోగ విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించబోనని హెచ్చరించారు. అధికార యంత్రాంగం సమిష్టిగా సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం



- విక్రయించినా, సరఫరా చేసినా కఠిన చర్యలు
- ఐదేళ్ల జగన్ పాలనలో నాసరిక మద్యంతో ఆరోగ్యాలు చిత్తు
- తక్కువ ధరలకు ప్రజలకు నాణ్యమైన మద్యం
- ప్రజారోగ్యానికి ఎన్డీయే ప్రభుత్వం పెద్దపీట
- మీడియాతో మంత్రి డా. డోల బాలవీరాంజనేయస్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో గంజాయి డ్రైగ్స్ సరఫరా, విక్రయంపై ఉక్కుపాదం మోపి నట్లు రాష్ట్ర మంత్రి డా. డోల బాలవీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం ఒంగోలులో మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ళ జగన్ పాలనలో కల్తీ, నాసరిక మద్యంతో ఎందరో ప్రాణాలు కోల్పోయారన్నారు. మద్యం తాగిన వారు అనారోగ్యానికి గురైయ్యారన్నారు. డ్రగ్స్, గంజాయికి యువత బానిస అయ్యిందన్నారు. అలాంటి పరిస్థితిని నుండి రాష్ట్రాన్ని కాపాడాలనే సంకల్పంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపిందన్నారు. గంజాయి, డ్రగ్స్ విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం కొత్త పాలసీతో ప్రజలకు నాణ్యమైన మద్యం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. తక్కువ ధరకే నాణ్యమైన మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష పార్టీల విమర్శలు వారి మనుగడ కాపాడుకునేందుకేనని మంత్రి స్వామి అన్నారు.



# వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శం

పామూరు, మేజర్‌న్యూస్: రామాయణ మహా కావ్య రచయిత వాల్మీకి మహర్షిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు గురువారం టిడిపి కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయణాన్ని రచించి శ్రీరాముడి జీవితాన్ని ప్రజల హృదయాల్లో సజీవంగా ఉండేలా చేసిన మహాకవి వాల్మీకి మహర్షి అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం గొప్ప శుభ పరిణామం అన్నారు. షేక్. గౌస్ బాషా, ఇర్రి కోటిరెడ్డి, మన్నం రమణయ్య, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, మండ్లా రమణయ్య, నల్లబోతుల వెంకటేశ్వర్లు, షేక్ ఖాజరంతుల్లా, కావిటి సుబ్బయ్య, గుత్తి మహేష్, కావేరి రసూల్, మోబినా మౌలాలి తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాల అభివృద్ధే ఎన్డీయే లక్ష్యం

'పల్లె పండుగ'లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్: పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి పరుగులు తీస్తుందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అన్నారు. మండలంలోని కొండయపాలెం, కుంచే పల్లి, ఈగలపాడు గ్రామలలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో కందుల పాల్గొ న్నారు. గ్రామంలోని పలు సిసి రోడ్లకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ 2014-19 సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 85 కిలోమీటర్ల మేర నియోజకవర్గం లో సీసీ రోడ్లను పూర్తి చేశామని గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏడు కిలోమీటర్ల మేర మాత్రమే సిసి రోడ్లు వేసి గ్రామాల అభివృద్ధి మరిచారని అన్నారు. వచ్చే ఐదేళ్లలో మిగిలి ఉన్న 90 కిలో మీటర్ల సీసీ రోడ్లను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే ఐదేళ్లలో ప్రతి గ్రామంలో సంపూర్ణంగా సిసి రోడ్లు డ్రైనేజ్ కాలువలు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కొండాయపాలెం గ్రామంలో రైతు కూలీలను పలకరించి వారి యోగక్షేమా లను విచారించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, తెలుగుదేశం నాయకులు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 22 నుండి ఆధార్ అప్‌డేట్

మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఆధార్ అప్డేట్ కార్యక్రమం ఈనెల 22వ తేదీ మంగళవారం నుంచి జరుగుతుందని ఎంపీడీవో తన కార్యాలయంలో ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22వ తేదీ మద్దిపాడు గ్రామ సచివాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు, 23వ తేదీ గుండ్లాపల్లి గ్రామ సచివాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 24వ తేదీ ఏడుగుండ్లపాడు గ్రామ సచివాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు, 25వ తేదీ బసవన్న పాలెం గ్రామ సచివాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆధార్ అప్డేట్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధారకు సంబంధించినటు వంటి అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంటాయని వినియోగించుకోవాలని కోరారు.

## ఘనంగా శాఖ గ్రంధాలయంలో వాల్మీకి జయంతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శాఖా గ్రంథాలయం గురువారం నాడు వాల్మీకి జయంతి కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాల ఎ.ఎస్. ప్రసన్నకుమారి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళిఅర్పించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు వాల్మీకి జీవిత గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మండలంలోని శాఖాగ్రంథాయంలో..**



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని శాఖాగ్రంథాయం నందు గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు డి.ధనమ్మ మాట్లాడుతూ ఆయన జీవితాన్ని గురించి వివరించారు. ఈకార్యక్రమంలో పి.హరిప్రసాద్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

**పురపాలక సంఘం కార్యాలయంలో...**



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము నందు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు జరిగాయి. మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వాల్మీకి మహర్షి బోధనలు ధైర్యం, కరుణ, విశ్వాసంతో కూడిన జీవితాన్ని గడపడానికి స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఉలవపాడు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు**



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉలవపాడు నందు తెలుగు విభాగం, జాతీయసేవా పథకం ఆధ్వర్యంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి సుధారాణి మాట్లాడుతూ ఆటవికుడైన రత్నాకరుడు వాల్మీకి మహర్షిగా మారిన వృత్తాంతాన్ని వివరించారు. తెలుగు అధ్యాపకుడు వై.సుధాకర్ బాబు మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్య ప్రాశస్త్యాన్ని గురించి చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

**మార్కాపురం శాఖ గ్రంథాలయంలో...**



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొనుట జరిగినది. గ్రంథపాలకులు జి.వి.శివారెడ్డి మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర, రామాయణం గురించి విద్యార్థులకు వివరించారు.

# ఘనంగా వాల్మీకి జయంతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, వాల్మీకి సోదరులు 'వాల్మీకి మహర్షి' చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మాట్లాడుతూ యువగళంలో నారా లోకేష్ వాల్మీకి సోదరులను గుర్తించి అధికారంలోకి రాగానే వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని హామీ ఇచ్చిన మాట ప్రకారమే అధికారికంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా జయంతి వేడుకలు జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ముత్తుముల అశోక్ రెడ్డికు గిద్దలూరు నియోజకవర్గ వాల్మీకి సోదరుల తరుపున ధన్య



వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ షానేశావలి, వాల్మీకి నాయకులు నల్ల బోతుల శ్రీనివాసులు, నల్లబోతుల అశ్విన్ కుమార్, మండ్ల రంగ నాయకులు, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, ఎంపీ సా యి, పట్టణ కౌన్సిలర్ లోక్కు రమేష్, గుర్రం దానియేలు, పందీటి రజిని బాబు, షేక్ అహమ్మద్ బాషా, ఏలిశెట్టి వెం కటప్ప, నిమ్మకాయల శేఖర్, అబ్బు ఓబయ్య, మోడీగారి కృష్ణ, పల్లె పుల్లారెడ్డి, రాబర్ట్, మద్దిలేటి, సాగనబోయిన శ్రీ వాసులు, జిల్లెల్ల సంపత్ రెడ్డి, పసుపుల ప్రసాద్ పాల్గొన్నారు.

# నిజాంపట్నంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

నిజాంపట్నం, మేజర్ న్యూస్: ఆదికవి మహర్షి వాల్మీకి మహా పుణ్య కవి అని మరియు రామాయణాన్ని ప్రచురించి ప్రపంచానికి అందించిన వాల్మీకి కారున జన్మడని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, మరియు నిజాంపట్నం పంచాయితీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు వారు నిర్వహించిన వేరు వేరు కార్యక్రమంలో మాట్లాడారు. గురువారం మండల కేంద్రమైన నిజాంపట్నం పంచాయతీ కార్యాలయము మరియు మండల పరిషత్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు సిబ్బందితో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ వాల్మీకి జీవితం ఎంతో విలక్షణమైనదని ఆ మహాకవి రాసిన రామాయణాన్ని భారతీయులు ప్రామాణికంగా తీసుకుంటారని అన్నారు. వాల్మీకి జీవితంలో పాపపుణ్య కర్మాలను పక్షణాలిన చేశాడని ఆయన రాసిన రామాయణం ఇతిహాసం మానవుడు రాసిన తొలి



గ్రంథమని వారు చెప్పారు. చారిత్రక పురుషుడైన రఘు రాముడు గురించి చెప్పటమే గాక ఆనాటి భౌగోళిక విషయాలు క్రోడీకరించిన మహా రుషి వాల్మీకి అని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్టా పోలేరమ్మ, 104 వైద్యులు గోపీనాథ్, టిడిపి సీనియర్ నాయకుడు ఖాదర్ బాబు, సచివాలయ సిబ్బంది, రమేష్, మండల పరిషత్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో వాల్మీకి జయంతిని కళాశాల ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్. వినోద అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ ఎన్. వినోద మాట్లాడుతూ భారత చరిత్రలో గొప్ప కవులు, ఋషులలో ఒకరైన వాల్మీకి, ఇతిహాసమైన రామాయణం యొక్క గౌరవనీయమైన రచయిత. వాల్మీకిని తరచుగా ఆది కవి లేదా మొదటి కవి అని పిలుస్తారు, ఇది సంస్కృత సాహిత్యం యొక్క గొప్ప సంప్రదాయానికి నాంది పలికింది. వాల్మీకి రచించిన రామాయణం కేవలం సాహిత్య కళాఖండం మాత్రమే కాదు ఇది ధర్మం, విధేయత, చెడుపై మంచి విజయం యొక్క విలువలను వివరించే నైతిక మార్గదర్శకం. రాముడు సీత, హనుమంతుని పాత్రల ద్వారా, వాల్మీకి ప్రేమ, త్యాగం, న్యాయం కోసం నిలబడటం యొక్క ప్రాము



ఖ్యత గురించి పాఠాలను తెలియజేస్తాడు. ఈ కాలాతీత సందేశాలు నేటికీ మనతో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి, మన జీవితాల్లో సత్యాన్ని, నైతికతను కాపాడుకోవడం మన కర్తవ్యాన్ని గుర్తుచేస్తుంది అని తెలిపారు. కళాశాల ఓ ఎస్ ఏ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈ గౌతమి, డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు, డాక్టర్ బ్లెస్సి సాగర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పద్మ, డాక్టర్ ఫణీంద్ర కుమార్, నూకరత్నం, లక్ష్మి లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల నటరాజ్ సెం టర్లో ఆదికవి వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడు వెలిసిన ఆది కవి మహా ఋషి వాల్మీకి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూలతో అలంకరణలు చేస్తూ పెద్ద ఎత్తున పూజలను నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసా దాలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ వి.మహేష్ మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి మహర్షి ఆదర్శప్రా యుడిగా మహోన్నతమైన జీవితాన్ని గడిపారని అన్నారు. వాల్మీకి రామాయణాన్ని రచించారని, రామాయణం ఒకసారి చదివితే సేవా మార్గంలో ఎలా నడవాలో తెలుస్తుందన్నారు. ఈ



కార్యక్రమంలో టిడిపి మండల ఏరువ మల్లికార్జున్ టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, ఆర్ఐ మండ్ల ప్రసాదు, డాక్టర్ అరుణ్ కుమార్, వాల్మీకి బోయ కుల సంఘం నేతలు, భోగ్యం పుల్లయ్య, కన్నెగంటి శీను, ఎం.రమణయ్య, ఎం.వెంకట రంగయ్య స్వామి, మీని గా కాశి రాములు, వాల్మీకి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంధపా లకుడు మాట్లాడుతూ వాల్మీకి భారతీయ ఇతిహాస సాహిత్యంలో అత్యంత ప్రముఖమైన ప్రాచీన కవి అని ఆయన జీవితాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్వాక్రా వివోఏలకు ఆరోగ్యం పట్ల అవగాహన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: నిజాం ఫిజియోథెరపి ఇన్స్టిట్యూషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గురువారం సంతనూతలపాడులో మండల డ్వాక్రా వివోఏలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజశేఖర్, రాంజీ గోవిందా వివోఏలకు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వెలుగు ఏపీఎం బాబురావు, సీసీలు, వివో ఏలు పాల్గొన్నారు.

## వెబ్‌సైట్‌లో కస్తూరిబా స్కూల్స్‌లో పోస్టుల జాబితా

ఒంగోలు, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్ష సొసైటీ ద్వారా జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర(వార్డెన్, అకౌంటెంట్) పోస్టులకు సంబంధించి సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయం విడుదల నోటిఫికేషన్‌కు సంబంధించి సబ్జెక్టు వారీగా తాత్కాలిక జాబితాలను prakasam.ap.gov.in అను వెబ్‌సైట్ నందు ఉంచడం జరిగిందన్నారు. ఈ జాబితా ప్రకారం ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో తగిన ఆధారాలతో ఈనెల 18, 19 తేదీల్లో మధ్యాహ్నం 12గంటల వరకు ఒంగోలులోని సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయం నందు సమర్పించాలని జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏటీఎంల వద్ద సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో ఉన్న ఏటియంల వద్ద సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై టి.శ్రీరామ్ బ్యాంకు మేనేజర్లకు సూచించారు. గురు వారం పట్టణంలోని కెనరా బ్యాంకు, స్టేట్ బ్యాంకు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, ఐసీఐసీఐ, ఆంధ్ర



బ్యాంక్‌లను సందర్శించి ఆయా బ్యాంకు ల మేనేజర్లతో సమావేశమ య్యారు. ఏటీఎంలలో చోరీలు జరుగుతు న్న తమ బ్యాంకుల ఏటీఎంల వద్ద 24 గంటలు సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవా లని తెలిపారు. ఏటీఎంల వద్ద భద్రతలపై తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## విభిన్న ప్రతిభావంతుడికి ట్రై సైకిల్ అందజేత

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని నర్సాయపాలెంలో పల్లె పండుగ కార్యక్రమంలో గురువారం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. అనంతరం గ్రామ వాసి విభిన్న ప్రతిభావంతుడైన సాలె నాగేశ్వరరావు



తనకు ట్రై సైకిల్ అందించమని ఎరిక్షన్ బాబును వేడుకున్నాడు ఆ మాటలకు చలించిపోయిన ఎరిక్షన్ బాబు వెంటనే స్పందించి అక్కడే ఉన్నటువంటి పంచాయతీ అధికారి అలాగే మండల నాయకులకు చెప్పి నాగేశ్వరరావుకు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్‌ను అందించాలని కోరారు. ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా సాలె నాగేశ్వరరావుకు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్‌ను అందించారు. మండల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.